18వ
సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com
కాకినాడ జిల్లా | తూర్పుగోదావరి జిల్లా
కోనసీమ జిల్లా | అల్లూరి సీతారామరాజు జిల్లా
ఆదివారం,6 ఏప్రిల్ 2025




## భారత జాతి గర్వించే ఆదర్శ నేత డాక్టర్ బాబు జగజ్జీవన్‌రామ్

- అణగారిన వర్గాలకు ఆశాజ్యోతి జగజ్జీవన్ రామ్
- జగజ్జీవన్ రామ్ పాలన నాకు ఆదర్శం - మంత్రి వాసంశెట్టి సుభాష్



**రామచంద్రపురం,మేజర్‌న్యూస్ :** స్వాతంత్ర సమరయోధుడిగా, సామాజికవేత్తగా,రాజకీయవేత్తగా బాబు జగజ్జీవన్‌రామ్ దేశానికి చేసిన సేవలు వెలకట్టలేనివని రాష్ట్రకార్మికశాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ కొనియాడారు.శనివారం బాబు జగజ్జీవన‌రామ్ 117వ జయంతి సందర్భంగా రామచంద్రా పురం పట్టణంలోనిఆర్టీసీకాంప్లెక్స్ ప్రాంగణంలో, రామచంద్ర పురం మండలం నరసాపురపుపేట, తాడిపల్లి గ్రామాలలో ఆయన విగ్రహానికి మంత్రి సుభాష్ పూలమాలలువేసి ఘనంగా నివాళు లర్పించారు.ఈసందర్భంగాఆయన మాట్లాడుతూ బీహార్ రాష్ట్రంలో సాధారణ కుటుంబంలో జన్మించిన బాబు జగజీవన్‌రామ్ భారతదేశపు మొట్టమొదటి దళిత ఉపప్రధానమంత్రిగా పనిచేయడం ఆదర్శనీయమన్నారు.సుమారు40 సంవత్సరాలు

- తరువాయి 2లో..

# అక్రమాలకు ... వెన్ను దన్ను






ఆలమూరులో బరితెగించి అక్రమంగా అదనపు అంతస్తులు నిర్మిస్తున్న ఎస్.వి.కన్వెన్షన్

## ఆలమూరులో ఎస్.వి. కన్వెన్షన్ హాలు అక్రమ నిర్మాణాలపై చట్టపర చర్యలు పట్టని డిపివో..

ఆలమూరులో ఎస్‌వి కన్వెన్షన్ అక్రమాలకు వెన్నుదన్నుగా అవినీతి అధికారులు నిలుస్తుండటం... భవిష్యత్‌లో ఎస్.వి. కన్వెన్షన్ హాలులో జరగరాని ప్రమాదం జరిగితే వినియోగదారులకు శాపంగా మారదా... ఈ అక్రమ కన్వెన్షన్ హల్ మార్టిగేజ్ రిలీజు కాదు...ఆక్యుపెన్సీ రుడా అధికారులు ఇవ్వరు... ఫైర్, పొల్యూషన్ ఎన్‌వోసీలు రావు... అయినా ఎస్.వి.కన్వెన్షన్ హాలు యాజమాన్యం తెగించి నిర్మాణాలు ప్రారంభించి తీరుతామనే మూరపు ధోరణిలో పంచాయితీ అధికారుల అండ దండల తో రెచ్చిపోయి బరితెగిస్తున్నారని ప్రజలు పిర్యాదులు చేస్తున్నారు. ఇలా అక్రమంగా నిబంధనలను వ్యతిరేకంగా కనెక్షన్ హల్ ప్రారంభిస్తే అక్కడ పెళ్లి సమయంలో అగ్ని ప్రమాదం సంబవిస్తే తీవ్ర ప్రాణనష్టం జరగవచ్చు. దీనికి భాధ్యత ఎవరు వహిస్తారు...పంచాయితీ అధికారులు వహిస్తారా.

- సర్వే నెం.381/1,381/2లో అక్రమనిర్మాణం అరికట్టని వైనం!
- పంచాయితీ కార్యదర్శి నోటీసులతో సరి
- రెండవ నోటీసు ఇవ్వడానికి మీనమేషాలు!
- నిలపుదల చేయకుండా యధేచ్ఛగా సాగుతున్న అక్రమ నిర్మాణం
- అవినీతితో గడప దాటని రాజమహేంద్రవరం అర్బన్ డెవలప్‌మెంట్ ప్లానింగ్ సిబ్బంది
- లక్షల్లో ఉన్నతాధికారులకు లంచాలు..కిమ్మనని డిపివో శాంతాలక్ష్మి
- చక్రం తిప్పుతున్న లైసెన్స్ సర్వేయర్‌పై చర్యలు ఏవి?
- ఒక అంతస్తు అనుమతితో మూడు అంతస్తుల కళ్యాణమండపం అక్రమ నిర్మాణాలు
- పత్రికల్లో కథనాలు వస్తున్నా బరితెగిస్తూ అవినీతిలో పంచాయితీ అధికారులు
- విచారిస్తున్న విజిలెన్స్ ఎస్పీ పంచాయితీ కార్యదర్శిపై వేటు తప్పదా !






ఖమ్మంలో ఐదు అంతస్థుల భవన కూలిపోలేదా ప్రాణనష్టం జరగలేదా.గత నెల మార్చిలో జాతీయ తెలుగు దినపత్రిక సూర్యలో ఈఅక్రమ కన్వెన్షన్ నిర్మాణంపై సంచలన పరిశోధనాత్మక కథనం బాధితుల ఫిర్యాదుతో ప్రచురించిన విషయం విదితమే.అయినా లంచాలు మరిగిన అధికారులు చర్యలు తీసుకున్నది శూన్యంగా ఉంది. కళ్యాణ మండప నిర్మాణాలు ఆగలేదు. దాదాపుగా పూర్తి అయినట్లుగా తెలుస్తుంది. అవినీతి సంపాదన మరిగిన పంచాయితీ అధికారులు ఆలమూరులోని ఎస్.వి. కన్వెన్షన్ ఫంక్షన్ హాలు అక్రమ నిర్మాణానికి అండదండలు అందించడంపై ఉమ్మడి గోదావరి జిల్లాల సూర్య బ్యూరో అందించిన క్షేత్రస్థాయిలో పరిశీలనాత్మక కథనం...

ఉమ్మడిగోదావరి జిల్లాల సూర్య బ్యూరో :

- మిగతా 2 లో..

## జనసేన ఎమ్మెల్సీ నాగబాబుకు "వర్మ" సెగ

-"ఖర్మ" అంటూ చేసిన వ్యాఖ్యలే కారణమంటూ... గుసగుసలు
-ఎమ్మెల్సీ నాగబాబు పర్యటనను అడుగడుగునా అడ్డుకున్న వర్మ అనుచరులు
-భారీ పోలీసు బందోబస్తు మధ్య సాగిన ఎమ్మెల్సీ నాగబాబు పర్యటన

**పిఠాపురం,మేజర్‌న్యూస్ :** మెగా బ్రదర్, జనసేన ఎమ్మెల్సీ నాగబాబుకు పిఠాపురంలో మాజీ ఎమ్మెల్యే టిడిపి అధికార ప్రతినిధి ఎస్వి ఎస్ఎన్"వర్మసెగ" గట్టిగానే తగిలింది.ఎమ్మెల్సీ నాగబాబు హాజరైన ప్రతి కార్యక్రమంలోనూ జై చంద్రబాబు, జైవర్మ నినాదాలతో తెలుగు తమ్ముళ్లు హోరెత్తించారు. ఇటీవల జరిగిన జనసేన ఆవిర్భావ సభలో నాగబాబు చేసిన వ్యాఖ్యలే..ఈ నిరసనలకు ప్రధాన కారణమన్న వాదనలు వినిపిస్తున్నాయి.

- తరువాయి 2లో..








## సీతారాముల కళ్యాణం చూతము రారండి

**కాకినాడ,మేజర్‌న్యూస్ :** మహాన్యూస్, మహాభక్తి ఛానల్స్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సీతారాముల కల్యాణమహోత్సవం ఏర్పాట్లు పూర్తయ్యాయి. శ్రీరామనవమి సందర్భంగా కాకినాడ నాగమల్లి తోట ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించనున్నారు. ఆదివారం ఉదయం స్వామివారి గ్రామోత్సవం,హోమం జరుగుతా యని,సాయంత్రం సాంస్కృతిక కార్యక్రమాలు, పండితుల ఆధ్వర్యంలో

- తరువాయి 2లో..

## పార్టీ నుండి సస్పెండ్ చేయడానికి మేము చేసిన తప్పేంటి..?

-మున్సిపల్ చైర్ పర్సన్ గంగిరెడ్డి అరుణ కృష్ణమూర్తి..



**సామర్లకోట,మేజర్‌న్యూస్ :** రాత్రికి రాత్రి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నుండి తమను సస్పెండ్ చేయడానికి తాము చేసిన తప్పు ఏమిటని సామర్లకోట మున్సిపల్ చైర్పర్సన్ గంగిరెడ్డి అరుణ కృష్ణమూర్తి విలేకరులకు తెలియ జేశారు. సామర్లకోట స్థానిక స్వగృహం నందు శనివారం విలేకరుల సమా వేశంలో గంగిరెడ్డి కృష్ణమూర్తి అరుణలు మాట్లాడుతూ పార్టీ నుండి తమను తప్పించడానికి తాము చేసిన తప్పుఏమిటని ప్రశ్నించారు.నీతిగా నిజాయితీగా పార్టీలో పని చేసినందుకా అని పార్టీ అధిష్టానాన్ని ప్రశ్నించారు. తాముఎక్కడపార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడలేదని దివంగత వైయస్ రాజశేఖర్ రెడ్డి అనుచరుడిగా తన భర్తకు ప్రథముడిగా గుర్తింపు ఉందని ఈ సందర్భంగా తెలిపారు. తమను వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ

- తరువాయి 2లో..

# ఆదిత్యలో ఘనంగా బాబు జగ్జీవన్ రామ్ జన్మదిన వేడుకలు




కాకినాడ,మేజర్‌న్యూస్ : స్థానిక సాంబమూర్తి నగర్‌లో గల ఆదిత్య మహిళా డిగ్రీ కళాశాలలో బాబు జగ్జీవన్ రామ్ 117వ జన్మదిన వేడుకలు నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ కె.కరుణ తెలిపారు. ఈ సందర్భంగా ఆదిత్య డిగ్రీ మరియు పి.జి. కళాశాలల అకడమిక్ డైరెక్టర్ డా॥ బి.యి.వి.యల్ నాయుడు మాట్లాడుతూ దళిత కుటుంబంలో జన్మించిన జగ్జీవన్ రామ్ ఎంత వివక్ష ఎదుర్కొనప్పటికి, బనారస్ విశ్వవిద్యాలయం నుంచి, కలకత్తా విశ్వవిద్యాలయం నుంచి ఉన్నత విద్య అభ్యసించారన్నారు. చదువుకునే సమయంలో ఎదుర్కొన్న సంఘటనలు అతడిని సామాజిక అన్యాయానికి వ్యతిరేఖంగా పోరాడేలా పురికొల్పయన్నారు. అతని ధైర్యం, పట్టుదలే 30సం॥ కేంద్రమంత్రిగా పనిచేసే రికార్డును యిచ్చాయన్నారు. ఆదిత్య మహిళ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ కె.కరుణ మాట్లాడుతూ బాబు జగ్జీవన్ రామ్ బీహార్ చాంద్వాలో 1908 ఏప్రియల్ 5న జన్మించారు. జగ్జీవన్ రామ్‌ను బాబుజీ అని పిలుస్తారు అన్నారు. దేశంలో హరిత విప్లవం విజయవంతం చేయడంలో ఆయన కీలక పాత్ర పోషించారన్నారు. జగ్జీవన్ రామ్ జీవితం, సందేశాలు తరతరాలకు స్ఫూర్తినిస్తాయని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ జి.నాగ శ్రీకాంత్, ఎన్.ఎస్.ఎస్. ప్రోగ్రాం ఆఫీసర్ ఎమ్. శ్రీనివాస్, పి.సురేఖ దేవి, అసిస్టెంట్ ప్రోగ్రాం ఆఫీసర్ కుమారి

## సీతారాముల కళ్యాణం చూతము రారండి

మొదటిపేజి తరువాయి

శాస్త్రోక్తంగాకళ్యాణం, పట్టాభిషేకం నిర్వహిస్తామని అర్చకులు తెలిపారు. అతిథులుగా కేంద్రమంత్రి శ్రీనివాస్ వర్మ ఉమ్మడితూర్పుగోదావరి జిల్లా ఎమ్మెల్యేలు హాజరుకానున్నారని,భక్తులు తరలివచ్చి కళ్యాణ మహోత్స వాన్ని తిలకించి, ప్రసాదం స్వీకరిం చాలని మహా గ్రూప్ చైర్మన్ మారెళ్ళ వంశీకృష్ణ విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమానికి.. ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా మిత్రులు అందరూ విచ్చేసి కవర్ చేయవలసిందిగా విజ్ఞప్తి..

ఇట్లు...
మహా గ్రూప్ చైర్మన్ మారెళ్ళ వంశీకృష్ణ...

## పార్టీ నుండి సస్పెండ్ చేయడానికి మేము చేసిన తప్పేంటి..?

మొదటిపేజి తరువాయి

నుండి తప్పించి ఒక కాంట్రాక్టర్ భార్యకు చైర్ పర్సన్ పదవిని కట్టబెట్టినందుకు సన్నాహాలు జరుపుతున్నారన్నారు.ఎవరినైనా పార్టీ నుండి సస్పెండ్ చేయాలంటే ముందుగా నోటీసులు ఇవ్వాలని సంతృప్తికరంగా లేకపోతే మూడు వారాల అనంతరం పార్టీ క్రమశిక్షణ కమిటీ నిర్ణయం తీసుకుంటుందని తమకు ఎటువంటి నోటీసులు ఇవ్వకుండా పార్టీ నుండి సస్పెండ్ చేస్తున్నట్లు మేముటీవీలలో వార్తల ద్వారా తెలుసుకున్నామన్నారు.దవులూరి దొరబాబు అధికారదాహంతో పదిపార్టీలు మారినట్లు మేము మారముఅనిఅన్నారు. జీవితాంతం భార్యాభర్తలం ఇరువురం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలోనే కొనసాగుతామని ఈసందర్భంగా తెలియజేశారు. దవులూరి దొరబాబు కారణంగా పెద్దాపురం నియోజకవర్గం పూర్తిగా నిర్వీర్యం అయిందని 2019 లో వైయస్ జగన్మోహన్ రెడ్డి ఏరి కోరి పార్టీలో పెట్టిన తోటనాయుడు.తోట వాణిలను వెన్నుపోటు పొడిచి పెద్దాపురం నియోజకవర్గంలో నియోజకవర్గ ఇంచార్జ్ పోస్టని దక్కించుకున్నారని ఈసందర్భంగా విలేకరులకు తెలియజేశారు.తక్షణమే దవులూరి దొరబాబు కబంధ హస్తాల నుండి పెద్దాపురం నియోజకవర్గాన్ని కాపాడాలనిఈ సందర్భంగా అధిష్టానంను డిమాండ్ చేశారు

## బాబు జగజ్జీవన్ రామ్‌కు ఘన నివాళి

పిఠాపురం, మేజర్ న్యూస్ : బాబు జగజ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా పిఠాపురం మండలం చిత్రాడ గ్రామంలో మాజీ ఎమ్మెల్యే వర్మ ఆధ్వర్యంలో ఆయన విగ్రహానికి పూలమాలవేసి నివాళులు ఘటించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే వర్మ మాట్లాడుతూ... బాబు జగ్జీవన్ రామ్ బాబూజీగా ప్రసిద్ధి చెందారని, ఒక భారత స్వాతంత్ర్య సమరయోధుడు మరియు రాజకీయ నాయకుడు, వివిధ శాఖలతో మంత్రిగా పనిచేశారనీ ఈ సందర్భంగా గుర్తుకు చేశారు. ఇండో–పాక్ యుద్ధంలో ఆయన భారత రక్షణ మంత్రిగా కీలక పాత్ర పోషించారనీ తెలిపారు.

## ఘనంగా బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు



తుని, మేజర్ న్యూస్ : కాకినాడ జిల్లా తుని మండలం తేటగుంట గ్రామంలో దళిత బాంధవుడు, భారత మాజీ ఉప ప్రధాని, కార్మికశాఖ మంత్రి బాబుజగ్జీవన్ రామ్ జయంతి వేడుకను వాడవాడలా ఘనంగా నిర్వహించారు. కాకినాడ జిల్లా తుని మండలం తేటగుంట గ్రామంలో జగ్జీవన్ రామ్ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు యనమల రాజేష్ పాల్గొని జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా యనమల రాజేష్ మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాలు అతనికి జగ్జీవన్ రామ్ చేసిన కృషి జాతి మరువజాలదన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు చింతమనీడి అబ్బాయి, సుర్ల లోవరాజు, మాజీ సర్పంచ్ గజ్జి అప్పలరాజు, గజ్జి రాంబాబు, కొల్లు సత్తిబాబు, చామంతి సత్తిబాబు, పేరూరి కృష్ణ, చిరంజీవి రాజు, ఎస్సీ పేట పెద్దలు సలగాల సత్తిబాబు, కాపారపు ప్రకాశరావు, తుమ్మలపల్లి నూకరాజు, తుమ్మలపల్లి అప్పారావు, మార్లపూడి రాజు, వైరాల రాంబాబు మరియు జగ్జీవన్ రామ్ యూత్ పాల్గొన్నారు.

# అక్రమాలకు... వెన్ను దన్ను

ఉమ్మడి గోదావరి జిల్లాల సూర్య బ్యూరో : రాజమహేంద్రవరం అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ నుంచి బి.ఎ.నెం.1194/0141/బి/ఎఎల్ఎం/అలమూరు/2023గా సర్వే నెం.381/1, 381/2 లో సుమారు ఎకరం భూమిలో ఎస్.వినాయక కన్వెన్షన్ హాలు పేరుతో ఒక అంతస్తులో ఫంక్షన్ హాలు నిర్మాణానికి అనుమతులు పొందారు. కానీ లక్షల్లో మామూళ్ళు గుమ్మరించి అవినీతి పంచాయితీ కార్యదర్శులు అండగా బరితెగించి అక్రమ మూడు అంతస్తుల ఫంక్షన్ హాలు నిర్మాణాలు చేపట్టారు. అడుగడుగునా పంచాయితీ అధికారుల అవినీతి, ధన దాహం ఈ అక్రమ కళ్యాణమండపం నిర్మాణంలో కనిపిస్తున్నాయనే విమర్శలు బహిరంగా వినిపిస్తున్నాయి.సదరు అక్రమ నిర్మాణదారులను కాపాడేందుకు పంచాయితీ కార్యదర్శి శతవిధాలుగా ప్రయత్నిస్తున్నారని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. నోటీసులు ఇచ్చి అయిందనిపించి, అక్రమ నిర్మాణాలు ఆపకపోయినా పూర్తి సహకారం అందిస్తున్నారని చెబుతీన్నారు. నోటీసులో ఇచ్చిన 15 రోజుల గడువు అయిపోయినా అక్రమ కట్టడాలు యజమాని తొలగించకపోయినా, తదుపరి చర్యగా రెండవ నోటీసులు ఇవ్వడానికి ధైర్యం చాలడం లేదని అంతగా అవినీతి అధికారుల్లో పేరిగిందని అంటున్నారు. ఇంత జరుగుతున్నా, పత్రికల్లో వార్తలు వచ్చినా, ప్రజలు ఫిర్యాదులు సైతం నేరుగా జిల్లా పంచాయితీ అధికారికి చేసినా చర్యలు లేకపోవడంపెద్ద ఎత్తును డబ్బులు చేతులు మారడమే అన్నా తీవ్ర విమర్శలు ఉన్నాయి.ఈ అక్రమ కట్టడం, అవినీతి అధికారుల వ్యవహారం పై విజిలెన్స్ ఎస్పీకి నెరుగా పిర్యాదు అందగా విచారిస్తున్నట్లు ,తదుపరి చర్యలు తప్పవని సమాచారం.ఇప్పటికైనా ఆలమూరు గ్రామంలోని అక్రమ ఎస్.వి.కన్వెన్షన్ నిర్మాణంపై చట్టపర చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని..ఆ దిశగా అధికారులు చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

## జనసేన ఎమ్మెల్సీ నాగబాబుకు “వర్మ” సెగ

మొదటిపేజి తరువాయి

పవన్ కళ్యాణ్ సోదరుడు, జనసేన ఎమ్మెల్సీ నాగబాబు పిఠాపురంలో రెండు రోజులపాటు పర్యటించి పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు.నాగబాబు పాల్గొన్న కార్యక్రమాలకు తమ నాయకుడు వర్మకు ఆహ్వానం అందలేదంటూ...తెలుగు తమ్ముళ్లు నిరసన వ్యక్తం చేశారు.శనివారం పిఠాపురం మండలం కుమారపురం గ్రామంలో సిసి రోడ్ల శంకుస్థాపన కార్యక్రమానికి హాజరైన నాగబాబును అక్కడి తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు అడ్డుకునే ప్రయత్నం చేశారు. తెలుగు తమ్ముళ్లు జై చంద్రబాబు జై వర్మ నినాదాలు చేయగా...జనసేన నాయకులు సైతం.. జై జనసేన జై పవన్ కళ్యాణ్ జై నాగబాబు అంటూ నినాదాలు చేయడంతో... ఇరు పార్టీల కార్యకర్తల మధ్య తీవ్రవాగ్వాదం జరిగి తోపులాటకు దారితీసింది. ఇరు పార్టీల కార్యకర్తలను పోలీసులు నిలువరించారు. జనసేన ఏర్పాటు చేసిన ఫ్లెక్సీల్లో సైతం చంద్రబాబు, వర్మ ఫోటోలు లేవని, పిఠాపురం నియోజకవర్గంలో జరిగే కార్యక్రమాలకు తమ నాయకుడును ఆహ్వానించడం లేదని, ఇది తమ నాయకుని అవమానించడమేనని తెలుగు తమ్ముళ్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కూటమి పార్టీలైన టిడిపి, జనసేన ల మధ్య పిఠాపురం నియోజకవర్గంలో ఆది నుంచి పచ్చగడ్డి వేస్తే భగ్గుమంటుంది. ఈ నేపథ్యంలో... ఇటీవల మెగా బ్రదర్ నాగబాబు జనసేన ఆవిర్భావ సభలో చేసిన వ్యాఖ్యలు ఇరు పార్టీల మధ్య మరింత అంతరాన్ని పెంచాయి. పవన్ కళ్యాణ్ గెలుపుకు నియోజకవర్గ ఓటర్లు, పవన్ కళ్యాణ్ ఇమేజ్ తప్ప మరి ఎవరూ కారణం కాదని, మేమే కారణమని ఎవరైనా అనుకుంటే అది వారి “ఖర్మ” అంటూ చేసిన వ్యాఖ్యలపై పెద్ద దుమారమే చెలరేగింది. అప్పటినుండి పలు సందర్భాల్లో... జనసేన నాయకులు సైతం... పిఠాపురం పవన్ కళ్యాణ్ అడ్డా అని సంబోధిస్తుండడం వర్మ శిబిరానికి మింగుడు పడని అంశంగా మారింది. నియోజకవర్గంలో క్షేత్ర స్థాయిలో జరిగే కార్యక్రమాల్లో టిడిపి మరియు జనసేనల మధ్య తరచూ వివాదాలు ఏర్పడడం సర్వ సాధారణంగా మారిపోయింది. జనసేన అధినేత, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ప్రాతినిధ్యం వహిస్తున్న పిఠాపురం నియోజకవర్గంలో... జనసేన అంతకంతకూ బలపడుతూ వస్తుంది. గత ఎన్నికల్లో జనసేనతో కలిసి పవన్ కళ్యాణ్ గెలుపు కోసం పనిచేసిన తమకు అన్యాయం జరుగుతుందని, తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్నా అధికారిక కార్యక్రమాల్లో తమకు ప్రాధాన్యం ఉండడం లేదన్న భావనలో టిడిపి శిబిరం ఉంది. ఇరు పార్టీల అధినేతలు పిఠాపురం నియోజకవర్గంలో ఉన్న పరిస్థితులను చక్కదిద్దాలని ఆయా పార్టీల నాయకులు కార్యకర్తలు కోరుకుంటున్నారు.

# సమాజంలో సమానత్వం కోసం పోరాటం జరిపిన గొప్ప వ్యక్తి డా.బాబు జగ్జీవన్ రామ్



రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ : జగ్జీవన్ రామ్ జీవితం నేటి తరానికి ఎంతో ఆదర్శం అని, మనిషి ఎదుగుదలకు కులం ఆటంకం కాదని నిరూపించిన మహనీయుడు అని వ్యవసాయ కళాశాల ప్రొఫెసర్ డా. ప్రవీణ అన్నారు. ఆచార్య ఎన్‌జి రంగా వ్యవసాయ విశ్వ విద్యాలయం పరిధిలో గల వ్యవసాయ కళాశాల, రాజమహేంద్రవరం నందు వ్యవసాయ కళాశాల డీన్ డాక్టర్ శ్రీనివాస్ నేతృత్వంలో శనివారం బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డా.ప్రవీణ మాట్లాడుతూ జాతీయ నాయకులైన బాబు జగ్జీవన్ రామ్ స్ఫూర్తిని గుర్తు చేసుకోవడానికి, భావితరాలకి వారి ఆలోచనలను పంచడానికి కృషి చేయాలన్నారు. క్విట్ ఇండియా ఉద్యమంలో సైమన్ గో బ్యాక్ కార్యక్రమంలో చురుగ్గా పాల్గొని జాతీయ నాయకుల దృష్టిని ఆకర్షించిన వ్యక్తి బాబు జగ్జీవన్ రామ్ అని తెలిపారు. అస్పృశ్యతను నివారించడానికి ఒక ఫోరంను ఏర్పాటు చేసి తద్వారా సమానత్వం కోసం, దేవాలయాలలోనూ, తాగునీటి బావుల దగ్గర సమానత్వం కోసం పోరాటం జరిపినటి వంటి గొప్ప వ్యక్తి బాబు జగ్జీవన్ రామ్ అని చెప్పారు. ఆ మహనీయని సేవలను ఆదర్శంగా తీసుకొని మనమందరం భావితరాలకు స్ఫూర్తిగా నిలవాలని కోరారు. డా. ఉషారాణి మాట్లాడుతూ హరిత విప్లవం సాధనలో ఎంతో కృషి చేశారని తెలిపారు. పలువురు విద్యార్థులు మాట్లాడుతూ ఆయన చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో డా. వసంత భాను, డా. శేఖర్, డా. శ్రీనివాస్, డా. సంతోష్, వర్ధమాన్, సత్యనారాయణ, నాన్ టీచింగ్ సిబ్బంది తో పాటు విద్యార్థులు పాల్గొన్నారు.

## జెఎన్‌టియుకెలో ఘనంగా బాబు జగజ్జీవన్‌రామ్ 118వ జయంతి వేడుకలు



**కాకినాడ,మేజర్‌న్యూస్ :** జెఎన్‌టియుకె ప్రాంగణంలో ది.05.04.2025 శనివారం ఉదయం 10గంటలకు విసి కాన్ఫరెన్స్ హాలు నందు డాక్టర్ బాబు జగజ్జీవన్‌రామ్ 118వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈసందర్భంగాఉపకులపతి ప్రొ.సిఎస్ఆర్‌కె.ప్రసాద్ ,రెక్టార్ ప్రొ.కె.వి.రమణ, ఇన్‌ఛార్జి రిజిస్ట్రార్ ప్రొ.వి.రవీంద్రనాథ్, ఓఎస్‌డి ప్రొ.డి.కోటేశ్వరరావు,డైరెక్టర్‌లు,యుసిఇకె ప్రిన్సిపాల్,విభాగాధిపతులు, టీచింగ్&నాన్ టీచింగ్ సిబ్బంది డాక్టర్ బాబు జగజ్జీవన్‌రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. జెఎన్‌టియుకె ఎస్సీ, ఎస్టీ సెల్ లైజన్ ఆఫీసర్ ఎం.కుమారస్వామి అధ్యక్షతన జరిగిన ఈకార్యక్రమంలో పలువురు వక్తలు డాక్టర్ బాబు జగజ్జీవన్ రామ్ దేశానికి, సమాజానికి, దేశ స్వాతంత్ర్య సాధనకు చేసిన సేవలు గురించి ప్రసంగించారు.ఈ సందర్భంగా ఉపకులపతి ప్రొ.సిఎస్ఆర్‌కె.ప్రసాద్ మాట్లాడుతూ ఉన్నత విద్యావంతునిగా, కార్మిక, కర్షక, బడుగు బలహీన వర్గాల సమస్యల పరిష్కారానికి దశ,దిశ నిర్దేశించిన మహనీయుడన్నారు. బాబూజీగా పేరొందిన డా.బాబు జగజ్జీవన్‌రామ్ భారత ప్రభుత్వంలో ఉప ప్రధానిగా, కార్మిక శాఖామంత్రి, టెలీకమ్యూనికేషన్స్, రక్షణశాఖతో సహా ఎన్నోముఖ్యమైన శాఖలకు కేంద్రమంత్రిగా విశేషసేవలందించాన్నారు.కేంద్ర వ్యవసాయ శాఖామంత్రిగా రెండుసార్లు తన పదవీకాలంలో హరిత విప్లవం,భారతవ్యవసాయం ఆధునీకరణకు చేసిన కృషి ఇప్పటికీ గుర్తిండి పోతుందని,ముఖ్యంగా 1974 ఆహార సంక్షోభం సమయంలో ఆయన కీలక పాత్ర పోషించారన్నారు. నిమ్నవర్గాల అభ్యున్నతికి విశేషంగా పాటుపడిన జగజ్జీవన్‌రామ్ సేవలు చిరస్మరణీయమన్నారు. స్వాతంత్ర్య సమరయోధునిగా సమాజంలో నెలకొన్న అసమానతలను రూపుమాపడానికి గాంధేయ మార్గంలో ఆయన పోరాడిన తీరు కొనియాడదగినదన్నారు.ఇన్‌ఛార్జి రిజిస్ట్రార్ ప్రొ.వి. రవీంద్రనాధ్ మాట్లాడుతూ ప్రపంచంలో మన దేశం అతిపెద్ద ప్రజాస్వామ్య దేశంగా విరాజిల్లు తుందని, దేశంలోమనం ప్రశాంతంగా మనుగడ సాగిస్తున్నా మంటే దాని వెనుక డాక్టర్ బాబు జగజ్జీవన్‌రామ్ వంటి ఎందరో మహనీయుల కృషి ఉందని, మహనీయుల ఆశయాలను కొనసాగిస్తే మనలో సౌభ్రాతృత్వం, ప్రేమ ఆప్యాయత పెంపొందడం ద్వారా దేశం అభివృద్ధి వైపు వెళ్తుందన్నారు.డాక్టర్‌బాబు జగజ్జీవన్‌రామ్30 సంవత్సరాలుగా పార్లమెంట్ సభ్యునిగా సేవలు అందించడంతో పాటు సుదీర్ఘకాలం కేంద్రమంత్రిగా సేవలందించిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు.

ఎస్సీ,ఎస్టీ సెల్ లైజన్ ఆఫీసర్ ఎం.కుమారస్వామి మాట్లాడుతూ సమ సమానత్వానికి డా.బాబు జగజ్జీవన్‌రామ్ విశేషమైన కృషి చేశారన్నారు.డాక్టర్‌బాబు జగజ్జీవన్‌రామ్ సంస్మరణార్థం నిర్మించబడిన సమతా స్థల్ స్మారక చిహ్నం సమానత్వం, సామాజిక న్యాయం పట్ల ఆయన నిబద్ధతను సూచిస్తుందన్నారు.అనంతరం ఎఫ్‌డిసి డైరెక్టర్ ప్రొ.పి.సుబ్బారావు, ఎస్ఎంఎస్ డైరెక్టర్ ప్రొ.ఏ.కృష్ణమోహన్, సీనియర్ ప్రొఫెసర్ డా.కె.పద్మరాజు, నాన్ టీచింగ్ స్టాఫ్ అసోసియేషన్ సెక్రటరీ పి.సత్తిబాబు తదితరులు డాక్టర్ బాబు జగజ్జీవన్‌రామ్ దేశానికిచేసిన సేవలను స్మరించుకుంటూ కొనియాడారు. ఓఎస్‌డి ప్రొ.డి.కోటేశ్వరరావు కార్యక్రమానికి వందన సమర్పణ గావించగా డైరెక్టర్‌లు,యుసిఇకె ప్రిన్సిపాల్, మాజీఉపకులపతులు, విభాగాధిపతులు, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఘనంగా జగజ్జీవన్‌రావ్ జయంతి వేడుకలు





సామర్లకోట,మేజర్‌న్యూస్ : సామర్లకోట స్థానిక కుమ్మరి వీధి అలాగే భీమవరం పేట నందు శనివారం బాబు జగజ్జీవన్‌రావు 117వ జయంతి వేడుకలను ఎమ్మార్పీఎస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పెద్దాపురం ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప హాజరై బాబు జగజీవన్ రావు విగ్రహానికి పూలమాలలు సమర్పించి ఘనంగా నివాళులర్పించారు.అనంతరం కుమ్మరి వీధి నందు గల కళ్యాణ మండపం నందు స్థానిక ఎమ్మార్పీఎస్ నాయకులు ఆధ్వర్యంలో ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా జిల్లా మానవ హక్కుల సంఘం నాయకులు నూతలపాటి అప్పలకొండ ఎమ్మార్పీఎస్ నాయకులు వల్లూరు నాని అలాగే తాతపూడి కృష్ణ బాబు తదితర నాయకులు బాబు జగజ్జీవన్ రావు దేశానికి చేసిన సేవలను ఈ సందర్భంగా వివరించారు. బాబు జగజీవన్ రావ్ చిన్ననాటి నుండి ఎన్నో కష్టాలు అనుభవించి భారత ఉప ప్రధానిగా పేరు ప్రఖ్యాతులు సంపాదించారని ఈ సందర్భంగా కొని ఆడారు అనంతరం బాబు జగజ్జీవన్ రావు 117వ జన్మదినాన్ని పురస్కరించుకుని భోజన ఏర్పాట్లు చేసి ఉన్నారు.ఈకార్యక్రమంలో మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ యార్లగడ్డ రవిచంద్ర ప్రసాద్. గౌడ కార్పొరేషన్ డైరెక్టర్ బడుగు శ్రీకాంత్.గోలి దొరబాబు.కంటే జగదీష్ మోహన్ నిమ్మకాయల కిరణ్ కుమార్ తదితర టిడిపి నాయకులు మరియు ఎమ్మార్పీఎస్ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## పిఠాపురంలో ఘనంగా బాబు జగజ్జీవన్ రావ్ జయంతి

### – బాబు జగజ్జీవన్ రావ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన నాయకులు



**పిఠాపురం,మేజర్‌న్యూస్ :**పిఠాపురం ఇందిరానగర్ 7వ వార్డులో భారత మాజీ ఉపప్రధాని డా.బాబూ జగజీవన్ రావు పుట్టినరోజు రోజు వేడుకలు జగజీవన్‌రామ్ సంక్షేమ సంఘంఆధ్వర్యంలో జరిగాయి.ఈ కార్యక్రమా నికి ముఖ్య అతిధిగా 7వ వార్డు కౌన్సిలర్ బోను దేవా పాల్గొని జగజీవన్ రామ్ విగ్రహనికిపూలమాలవేసి నివాళు లర్పించారు. ఈకార్యక్రమంలో ఎం.ఎం.జె.యస్. రాష్ట్ర కోశాధికారి మరియు 7వవార్డు ప్రెసిడెంట్ పలివెల గోవింద్,నాయకులు వెలుగుబంటి ప్రసాద్, చెట్ల రాంబాబు, యు.కొత్తపల్లి మాజీ యంఆర్‌పియస్ నేత చంద్రరావు పాల్గొన్నారు.బీజేపీ ఆధ్వర్యంలో...బాబు జగజ్జీవన్ రావ్ జయంతి సందర్భంగా... పిఠాపురం నియోజవర్గ బీజేపీ నాయకులు, కార్యకర్తలు బాబు జగజ్జీవన్ రావు జయంతిని ఘనంగా నిర్వహించారు. పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శిలు దాట్ల వెంకట సూర్యనారాయణ రాజు, గండి కొండలరావు మాట్లాడుతూ... బాబు జగజీవన్ రావ్ జయంతిని సమతా దివాస్ జరుపుకుంటున్నామని, కుల రహిత సమాజం కోసం పాటుపడిన యోధుడు బాబు జగజ్జివన్ రావ్ అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు ఓలేటి వెంకటేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి దొడ్డి లక్ష్మీనారాయణ, కంబాల నాగేశ్వరావు, తోట ఏడుకొండలు, పసుపులేటి సత్యనారాయణ, బుర్రి మురళీధర్‌రావు, కంబాల నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## శృంగార వల్లభ స్వామి దర్శనానికి పోటెత్తిన భక్తులు

### – వేదపండితుల ఆధ్వర్యంలో స్వామివార్కి ప్రత్యేక అలంకరణ



**పెద్దాపురం, మేజర్ న్యూస్ :** పెద్దాపురం మండలం, తిరుపతి గ్రామంలో వేంచేసి యున్న శ్రీశ్రీ శృంగార వల్లభ స్వామిని శనివారం వేలాది సంఖ్యలో భక్తులు దర్శించుకోవడం జరిగింది. ఈ సందర్భంగా కార్యని ర్వాణా ధికారి వడ్డి శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రత్యేక దర్శనం టికెట్ల ద్వారా రూ.2,18,640/–, అన్నదాన విరాళాల ద్వారా రూ.76,104/–లు, కేశఖండన ద్వారా రూ.6,880/–, తులాభారం ద్వారా రూ.200/– లడ్డూ ప్రసాదాల ద్వారా రూ.24,000/–, స్వామివార్కి కానుక ద్వారా 110/– మొత్తం రూ.3,25,934/–లు స్వామివారికి ఆదాయం రావడం జరిగిందని తెలిపారు. వేద పండితులు ఆధ్వర్యంలో స్వామివారిని పుష్పాలతో ప్రత్యేకంగా అలంకరించడం జరిగింది. అలాగే దేవస్థానం తరపున ఉదయం పులిహోర ప్రసాదం పంపిణీ చేశారు. అనంతరం భక్తులు అన్నదాన కార్యక్రమంలో పాల్గొని, స్వామి వారి ప్రసాదం స్వీకరించారు. ఈ కార్యక్రమంలో వేదపండితులు పెద్దింటి నారాయణాచార్యులు, పెద్దింటి పురుషోత్తమాచార్యులు, ఆలయ సిబ్బంది కృష్ణ, మోహనరావు, సత్యనారాయణ, ఇతర స్వచ్ఛంద సేవకులు, వేలాది సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## గండేపల్లిలో జగజ్జీవన్ రామ్‌కి నివాళులర్పించిన తుమ్మలపల్లి రమేష్



**గండేపల్లి, మేజర్ న్యూస్ :** మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగజ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా జగంపేట నియోజకవర్గం గండేపల్లి మండలం గండేపల్లి లో డాక్టర్ జగజ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి జగ్గంపేట జనసేన పార్టీ ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్ నివాళులర్పించారు. ఈ సందర్భంగా తుమ్మలపల్లి రమేష్ స్థానిక యూత్ తో కలిసి కేక్ కట్ చేసి అందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా తుమ్మలపల్లి రమేష్ మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన గొప్ప నాయకుడు జగజ్జీవన్ రామ్ గారిని యువత ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గోన శివ,అక్కిరెడ్డి వీరబాబు, సత్తిబాబు, ఉమేష్,నాలం పెంటారావు, భగవాన్, సుభాష్, ప్రకాష్ మాదారపు వీరబాబు తదితరులు పాల్గొన్నారు.

## మొక్కుబడిగా చలి వేంద్రాలు




**సామర్లకోట, మేజర్ న్యూస్ :** సామర్లకోట పట్టణ పరిధిలో పలు ప్రధాన కూడలిలో మున్సిపాలిటీ ఆధ్వర్యంలో చలివేంద్రాలను ఏర్పాటు చేయాగా పెద్దాపురం ఎమ్మెల్యే నిమ్మకాయలు చిన రాజప్ప ఎంతో అట్టహాసంగా ప్రారంభించారు. అయితే వాటి నిర్వహణ లో మున్సిపల్ అధికారులు కేవలం ఒకటే లేదా రెండు కూలింగ్ వాటర్ కేన్‌లను చలివేంద్రాల్లో ఏర్పాటు చేయడంతో మధ్యాహ్నం సమయానికే మంచినీళ్లు లేకుండా కాలిగా దర్శనమిస్తున్నాయి. పాదచారుల దాహార్తి తీర్చేందుకు ఏర్పాటు చేసిన చలివేంద్రాల నిర్వహణలో అధికారుల నిర్లక్ష్యం స్పష్టంగా కనిపిస్తుందని పలువురు పేర్కొంటున్నారు.

# టిడిపి అంటే సంక్షేమ ప్రభుత్వం



**కాకినాడ,మేజర్‌న్యూస్ :** తెలుగుదేశం పార్టీ అంటే ప్రజలకు సంక్షేమాన్ని అందించే ప్రభుత్వమని ఎన్నో సంవత్సరాలుగా ఇది రుజువైనప్పటికీ కొంతమంది చేస్తున్నదుష్ ప్రచారాన్ని ఎప్పటికప్పుడు కార్యకర్తల స్థాయి నుండే వాటిని సమర్థవంతంగా త్రిప్పికొట్టే ప్రచారం చేయవలసిన అవసరం ఎంతో ఉందని పార్టీ జాతీయ అధ్యక్షులు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కోరారు. కుప్పం నియోజకవర్గానికి చెందిన పలువురు పార్టీ నాయకులు విజయవాడలోని చంద్రబాబు నాయుడు స్వగృహానికి చేరుకొని పలు విషయాలను వివరించారు. అనంతరంవారి ఉద్దేశించి చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం సామాన్య ప్రజలకు ఎల్లప్పుడూ అండగా ఉంటుందని అన్నారు. పార్టీ పరంగా ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను ఎప్పటికప్పుడు ప్రజలకు వివరించడంలో కార్యకర్తలు ప్రధాన భూమిక వహించాల్సిందిగా సూచించారు. అధికారంలో వచ్చి కేవలం పదిమాసాల కాలంలోనే ఎన్నో కార్యక్రమాలు చేశామని అయితే సమయాభావం వల్ల కార్యకర్తలతో మమేకమవడంలో కొంత జాప్యం అయిందని సీఎం చెప్పారు. తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుండి పేద ప్రజలకు ముఖ్యంగా బడుగు బలహీన వర్గాల వారికి అండగా ఉంటుందని సీఎం గుర్తు చేశారు. ఈ అధికారం మరియు గౌరవం ప్రజలు ఇచ్చిందేనని వారికి రుణపడి ఉండడమే కాక వారి ఆకాంక్షలను అమలు చేయడమే తమ ప్రధాన కర్తవ్యంగా భావిస్తున్నామని సీఎం చెప్పారు. రాష్ట్ర అభివృద్ధికి నిరంతరం శ్రమించడమే తన ఆశయమని అందుకు అనుగుణంగా కార్యకర్తల మనో భావాలతో పాటు ప్రజల ఆశయాల అమలు కూడా అధిక ప్రాధాన్యత ఇవ్వడమే తన లక్ష్యమని సీఎం చెప్పారు.

కుప్పం నియోజకవర్గం దేశంపార్టీ సీనియర్ సభ్యులు పాలూర్ భీమసేనరావు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావడం ఎంతో అవసరమని భావించి చంద్రబాబు నాయుడు ఎంతో శ్రమించి భారతీయ జనతా పార్టీ మరియు జనసేన పార్టీలతో కూటమిగా ఏర్పడి విజయం సాధించడం ఆంధ్రప్రదేశ్ స్వర్ణ యుగానికి ఆరంభంగా ప్రస్తావించారు. చంద్రబాబు నాయుడు ఆశయాలకు అనుగుణంగా తనయుడు లోకేష్ బాబు పనిచేయడమే కాక కార్యకర్తల సంక్షేమానికి అధిక ప్రాధాన్యత ఇవ్వడం ద్వారా వారందరికీ మానసిక ధైర్యాన్ని కల్పించారని కొనియాడారు. కూటమి ప్రభుత్వం ద్వారా రాష్ట్ర అభివృద్ధి చేయడానికి సీఎం నిరంతరం శ్రమించడమే కాక ప్రపంచ స్థాయి నగరంగా అమరావతిని తీర్చిదిద్దడానికి చేస్తున్న కృషి విజయవంతం అవ్వాలన్నా ఆకాంక్షను భీమసేన రావు వ్యక్తం చేశారు.కుప్పం నియోజకవర్గ కార్యకర్తల సంక్షేమ కమిటత సభ్యులు ఉయ్యాల వారి జయరామిరెడ్డి మాట్లాడుతూ కార్యకర్తల సంక్షేమానికి అధిక ప్రాధాన్యత కల్పించడంతోపాటు రాష్ట్రాభివృద్ధిలో వారి సేవలను వినియోగించుకోవడానికి పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి మంత్రి లోకేష్ బాబు చేస్తున్న కార్యక్రమాలు విజయవంతం చేయడమే తమ లక్ష్యం అన్నారు. పార్టీ వ్యవస్థాపకులు నందమూరి తారక రామారావు ఏ ఆశయాలతో పార్టీ స్థాపించారో వాటిని ప్రజలకు అందించడంలో నేటికీ ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందని దీని ద్వారా ప్రజలకు సంక్షేమ ఫలాలు నిరంతరం అందుతాయని ఆయన అన్నారు. తమతో మాట్లాడడానికి సమయాన్ని కేటాయించడం పట్ల ధన్యవాదాలు తెలుపుకుంటూ పార్టీ అభివృకి తప్పక కృషిచేయడం జరుగుతుందన్నారు.

## బీసి కార్పొరేషన్ రుణాలకు ఇంటర్వ్యూలు ఏర్పాటు - ఇ.ప్రేమ సాగర్



**ఎటపాక, మేజర్ న్యూస్ :** జిల్లా అధికారుల ఆదేశాల మేరకు అల్లూరి సీతారామరాజు జిల్లా ఎటపాక మండలం, మండల ప్రజా పరిషత్ కార్యాలయం నందు ఈ నెల 7వ తేదీ మరియు 8వ తేదీ రెండు రోజులపాటు ఉదయం 10 గంటల నుండి 5 గంటల వరకు బి.సి. కార్పొరేషన్ లోన్స్ ఇంటర్వ్యూలు ఏర్పాటు చేయడం జరిగింది అని,ఈఅవకాశాన్ని ఎటపాక మండల ప్రజలందరు (దరఖాస్తుదారులు) సద్వినియోగం చేసుకోవాలని, మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఇ.ప్రేమ సాగర్ ఓ ప్రకటనలో తెలియజేసారు.

## 2025-26 ఇంటి పన్నులు నియంత్రణ చేయాలి

**- ఏటా 15శాతం రిజిస్ట్రార్ ధరల పెంపు భారం మినహాయించాలి**
**- నియంత్రణ చేస్తామన్న కూటమి హామీ అమలు చేయాలి**
**- పౌర సంక్షేమ సంఘం డిమాండ్**



**కాకినాడ,మేజర్‌న్యూస్ :** ప్రభుత్వం రిజిస్ట్రార్ భూమి ధరలు పెంచడం వలన ఈ ఏడాది ఇంటి పన్నులు 125 శాతం మేరకు అధికంగా పెరిగే అవకాశం ఉన్నందున పూర్తిగా నియంత్రణ చేయాలని పౌర సంక్షేమ సంఘం కోరింది. రాష్ట్ర ప్రభుత్వ అప్పుల ప్రాతిపదిక కోసం కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదించిన ప్రక్రియగా మూడేళ్ల కిందట ఆస్తి విలువ ఆధారిత ఇంటి పన్నుల విధానంతోబాటుగా ప్రతి ఏటా 15 శాతం పన్ను పెంపు నిర్ణయం చేయడం వలన పట్టణాలు నగరాలు నగర పంచాయితీల్లో 2024-25 వరకు 70 శాతం మేరకు రెట్టింపు అయిన పన్నును రేట్ పేయర్లు చెల్లించాల్సి వచ్చిందన్నారు. మూలధన విలువ పై పెరిగిన పన్నుకు సమానమయ్యే వరకు పెంచిన పన్నుపై 15 శాతం పెంపు చేయడం వలన తీవ్ర భారాలు ఏర్పడ్డాయన్నారు. 2021-22 లో గ్రంథాలయ పన్ను తో కలిపి పదివేల రూపాయలు వుంటే ఆస్తి విలువ ఆధారిత పన్ను చట్టం ఏర్పడిన తరువాత తొలి ఏడాది 2022-23లో రూ.12 వేలు కాగా అదనంగా 8శాతం గ్రంథాలయ పన్ను రూ.960 చెలించాల్సి వచ్చిందన్నారు. 2023-24 లో ఇంటి పన్ను రూ.14వేలు కాగా గ్రంథాలయ పన్ను రూ.1,120చెల్లించగా 2024-25లో ఇంటి పన్ను రూ.16,100 గ్రంథాలయ పన్ను రూ.1,288 చెల్లించాల్సి వచ్చిందన్నారు. ఇదే తీరు కొనసాగితే 2025-26కి ఇంటి పన్నుగా రూ.18,550లు, గ్రంథాలయ పన్నుగా రూ.1,484 చెల్లించాల్సి ఉంటుందన్నారు. రిజిస్ట్రార్ భూమి ధరలు పెంచినందున వీటిపై అదనంగా 15నుండి 25శాతం ఇంటి పన్ను పెరగడం వలన రూ.22వేల రూపాయల మేరకు ఇంటి పన్ను గ్రంథాలయ పన్నుగా రూ.1,760 చెల్లించాల్సిన దుర్గతి ఏర్పడుతుంద న్నారు. చట్టం ప్రకారం అయిదేళ్ల కు ఒక సారి పెరగాల్సిన ఇంటిపన్ను ఆస్తి విలువ ఆధారిత పన్ను అదనంగా చెల్లించాల్సిన 8 శాతం గ్రంథాలయ సెస్సుతో 10వేల రూపాయల ఇంటి పన్ను మూడేళ్ల కాలానికే రూ 24వేలకు మించడం అత్యంత దౌర్భాగ్యంగా వుంద న్నారు.కొన్ని చోట్ల భూమి ధరలు మెయిన్ రోడ్ సినిమా రోడ్ దేవాలయం వీధి మున్నగు మరికొన్ని ప్రధాన రహదారుల్లో మెయిన్ స్ట్రీట్స్‌తో సమానంగా లోపలి వీధులను క్రాస్ రోడ్స్‌ను చేర్చడం వలన రేట్ పేయర్లు చాలా తీవ్రంగా నగరాల్లో నష్టపోతున్న క్షామం ఏర్పడిందన్నారు. కూటమి ప్రభుత్వం ఇంటి పన్నులను నియంత్రణ చేస్తామని అసెంబ్లీ అసెంబ్లీ ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించిన సందర్భంగా 2025-26 ఆర్థిక సంవత్సరానికి 15శాతం ఇంటి పన్నుల పెంపు లేకుండా పెరిగిన రిజిస్ట్రార్ భూమి ధరల ప్రక్రియలో భారాలు పడకుండా పూర్తిగా మినహాయించాలని పౌర సంఘం కన్వీనర్, సామాజికవేత్త దూసర్లపూడి రమణరాజు డిమాండ్ చేశారు. ముందస్తు ఇంటి పన్నులు చెల్లిస్తే 5శాతం రాయితీ ఇస్తామని 125శాతం పై మేరకు పెరిగిన ఇంటి పన్నులు వసూలు చేసే బిల్లుల పంపిణీ ప్రక్రియకు నాంది పలకడం తగదన్నారు. కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధిగా వ్యవహరించాలన్నారు.

## బీసీ కార్పొరేషన్ ఋణ లబ్ధిదారుల ఇంటర్వ్యూలు



**సామర్లకోట,మేజర్‌న్యూస్ :** 2024 - 2025 సంవత్సరంలో బీసీ కార్పొరేషన్ ద్వార లోన్లు కోసం దరఖాస్తు చేసుకున్న లబ్దిదారుల ఋణ అప్లికేషన్ల పరిశీలన కార్యక్రమాన్ని సామర్లకోట టిటిడిసి శిక్షణ కార్యాలయం నందు శుక్రవారం నిర్వహించారు.అనంతరం ఋణ లబ్దిదారులు ఏర్పాటు చేస్తున్న యూనిట్లకు సంబంధించి మున్సిపల్ అధికారులు, సామర్లకోట వివిధ బ్యాంకు అధికారులు ముఖాముఖీగా ఇంటర్వ్యూలు నిర్వహించారు. సామర్లకోట పట్టణ పరిధిలో 7 జాతీయ బ్యాంకులు నుండి అధికారులు హాజరుకావడం జరిగింది. మున్సిపల్ మేనేజర్ టి కనక రాజు ఏర్పాటులు పరిశీలించారు. బీసీ రుణాలు నిమిత్తం 970 దరఖాస్తు లు ఆన్లైన్లో రాగా 300 మంది హాజరయ్యారు.

## జగ్జీవన్ రామ్ 117వ జయంతి



**సామర్లకోట, మేజర్ న్యూస్ :** శ్రామికుల సామాజిక, ఆర్థిక సమానత్వ సాధన కోసం ఆయన చేసిన కృషిని వ్యక్తి బాబు జగజ్జీవన్ రామ్ అని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పెద్దాపురం నియోజకవర్గ ఇన్చార్జ్ దవులూరి దొరబాబు పేర్కొన్నారు. శనివారం బాబు జగ్జీవన్ రామ్ 117వ జయంతి పురస్కరించుకుని సామర్లకోట కుమ్మరి వీధిలో గల బాబు జగజ్జీవన్ రామ్ విగ్రహానికి దొరబాబు పూలమాలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా బాబు జగజ్జీవన్ రామ్ దేశానికి చేసిన సేవలను కొనియాడారు.తమ హక్కుల సాధనకు దళితులు అందరూ ఐకమత్యంగా కలిసి ఉండాలని దొరబాబు పేర్కొన్నారు. ఈ సందర్భంగా కేక్ కటింగ్ కార్యక్రమాన్ని నిర్వహించి పలువురుకు అందజేసారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని దొరబాబు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో దళిత సంఘ నాయకులు, వైసీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యాన్ని అమ్మి 48 గంటల్లోనే రైతులు సొమ్ము పొందచ్చు

**- ఎమ్మెల్యే ముప్పిడి వేంకటేశ్వర రావు**



**కొవ్వూరు,మేజర్‌న్యూస్ :** రైతులు తమ ధాన్యాన్ని ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో అమ్ముకుని 48 గంటల్లోనే సొమ్ములు పొందాలని ఎమ్మెల్యే ముప్పిడి వేంకటేశ్వర రావు అన్నారు. కొవ్వూరు మండలం దొమ్మేరులో శనివారం ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని అధికాలతో కలిసి ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత 5ఏళ్ల కాలంలో రైతులు తమ ధాన్యాని అమ్ముకోవడానికి ఎన్ని ఇబ్బందులు పడ్డారో మీ అందరికీ తెలుసన్నారు. ప్రస్తుతం ప్రభుత్వం రైతు తమకు నచ్చిన వారికి అమ్ముకునే వెసులుబాటు కల్పించిందన్నారు. వాతావరణం అనుకూలంగా ఉందని రైతులు తమ ధాన్యాన్ని ఆరబెట్టి కొనుగోలు కేంద్రానికి అమ్మిన వారికి 24 గంటల్లోనే సొమ్ములు చెల్లిస్తున్నార న్నారు.ఈకార్యక్రమంలో ఆర్డీవో రాణి సుస్మిత, తహసీల్దార్ దుర్గాప్రసాద్, నాయకులు గారపాటి వెంకట కృష్ణ, ఎలమర్తి రాంబాబు, గారపాటి శ్రీదేవి, సొసైటీ కార్యదర్శి కరిబండి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# హత్యను సూసైడ్‌గా చిత్రీకరించారు






## – తల్లిదండ్రుల ఆరోపణ

**కాకినాడ,మేజర్‌న్యూస్ :** తమ కుమారుడిని పథకం ప్రకారంమే హత్య చేశారంటూ సిరిపురం గ్రామానికి చెందిన బాధిత కుటుంబము కన్నీటి పర్యంతమైంది. వివరాలలోకి వెళితే కాకినాడ జిల్లా ఏలేశ్వరం మండలం సిరిపురం గ్రామానికి చెందిన ధనేకుల వెంకటరావు హైమావతిల కుమారుడును అదే గ్రామానికి చెందిన దిడ్డి మురళి, దనేకుల సాయి, వీరిద్దరూ డిసెంబర్ 22, 2024 తేదీన బయటకు తీసుకువెళ్లారని, ప్రత్తిపాడు సమీపంలో పుత్రయ చెరువు వద్ద స్నానానికి దిగి మునిగిపోయాడని, వీరిద్దరూ తల్లిదండ్రులమైన మాకు తెలియకుండా తమ కుటుంబ సభ్యులతో మంతనాలు జరిపి ప్రత్తిపాడు ఆసుపత్రి వద్దకు తీసుకువెళ్లి అక్కడ మృతి చెందాడని తెలిపి ఇంటికి తీసుకొచ్చి పూడ్చిపెట్టవలసిన 18 ఏళ్ల బాలుడను దహనం చేసే విధంగా చర్యలు చేపట్టారని కుటుంబ సభ్యులు ఆరోపించారు. ఏమీ తెలియని నిస్సహాయ స్థితిలో ఆరోజు మాకు ఏమీ అర్థం కాలేదని, దరిమిలా మా కుమారుడు మరణాన్ని ఊహించుకుంటే చాలా అనుమానాలు రేకెత్తిస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఇదే విషయంపై ఫిబ్రవరి 28న జిల్లా ఎస్పీ వారికి కంప్లైంట్ ఇవ్వడం జరిగిందని, స్థానిక పోలీసులు ఇప్పటివరకు సరిగా స్పందించలేదని ఆరోపించారు. మాకు న్యాయం జరగక దిక్కుతోచని స్థితిలో మాల మహానాడు నాయకులు పండు అశోక్ కుమార్, బి.సతీష్ కుమార్‌లను ఆశ్రయించి మాకు న్యాయం జరిగే విధంగా చేయాలని కోరుకున్నామన్నారు. ఈ సందర్భంగా పండు అశోక్ కుమార్, బి.సతీష్ కుమార్ మీడియాతో మాట్లాడుతూ బాధిత కుటుంబాలకు న్యాయం జరిగే వరకూ ఊరుకునేది లేదని అన్నారు. దోషులు ఎంతటి వారైనా వారికి శిక్ష పడే వరకు వారి వెంటే ఉంటామని తెలియజేశారు.

## ఘనంగా బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు



**ఆత్రేయపురం, మేజర్ న్యూస్ :** సంఘ సంస్కర్త, స్వాతంత్ర సమరయోధుడు, దళితుల ఆశాజ్యోతి భారత మాజీ ఉప ప్రధాని డా.బాబూ జగ్జీవన్ రామ్ 117వ జయంతి వేడుకలు శనివారం అంగరంగ వైభవంగా జరిగాయి. ఆత్రేయపురం మండలం మెర్లపాలెం గ్రామంలో ఎం.ఆర్.పి.ఎస్. జిల్లా ఉపాధ్యక్షుడు కొమ్మర రాఘవ ఆధ్వర్యంలో నిర్వహించారు. ముఖ్య అతిథులుగా గ్రామ సర్పంచ్ మెర్ల శ్రీరామ చంద్రమూర్తి, టీడీపీ గ్రామ ఉపాధ్యక్షుడు మెర్ల లక్ష్మపతి పాల్గొని జగ్జీవన్ రామ్ కాంస్య విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించి జగ్జీవన్ రామ్ దేశానికి చేసిన సేవలను కొనియాడారు. విశిష్ట అతిథులుగా గంధం యాకోబు మాదిగ–ఎం.ఎస్పి జిల్లా ప్రధాన కార్యదర్శి, ముప్పిడి రాజు–ఎం.ఎస్పీ మండల అధ్యక్షుడు, కొమ్మర సత్యనారాయణ, సవరపు సత్యనారాయణ, కౌలూరి సుందరరావు, గ్రంధి పువ్వు రామరావు, ములగలేటి వెంకన్న, గ్రామ యువత జగ్జీవన్ రామ్ కాంస్య విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. పలువురుకి స్వీట్లు పంపిణీ చేశారు.

## ఘనంగా శ్రీ సత్యదేవుని ప్రాకార సేవ



**అన్నవరం,మేజర్‌న్యూస్ :** కాకినాడ జిల్లాఅన్నవరం ప్రముఖ పుణ్యక్షేత్రమైన అన్నవరం శ్రీవీరవెంకట సత్యనారాయణ స్వామి వారి సన్నిధానంలో శనివారం కావడంతో ఘనంగా ప్రాకార సేవ నిర్వహించారు. ముందుగా అర్చకులు సత్యదేవుడు,అనంతలక్ష్మి అమ్మవార్ల ఉత్సవమూర్తులను వివిధ రకాల పుష్పాలతో అలంకరించి తిరుచ్చి వాహనంపై ఆశీనులు గావించి వేద పండితుల మంత్రోచ్ఛరణ, భక్తుల నామస్మరణ, మంగళ వాయిద్యాల నడుమ ఆలయం చుట్టూ ముమ్మారు ప్రదక్షిణ గావించారు.ఈ ప్రాకార సేవా కార్యక్రమంలో దేవస్థానం ఈవో వీర్లసుబ్బారావు దంపతులు,ఏఈఓ కొండలరావు,పిఆర్ఓ దామోర్ల కృష్ణారావు, ఐ.వి.రామారావు, సూపర్డెంట్లు సుబ్రహ్మణ్యం, సతీష్, గణపతి, ఆలయ అర్చకులు మరియు దేవస్థానం సిబ్బంది, గ్రామస్తులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## బొమ్మి ఇజ్రాయిల్ ఆధ్వర్యంలో ఘనంగా జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు




**అల్లవరం,మేజర్‌న్యూస్ :** డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా అల్లవరం మండలం గోడి గ్రామంలో బొమ్మివారిపేటలో ఆంధ్రప్రదేశ్ శాసనమండలి సభ్యులు బొమ్మి ఇజ్రాయిల్ ఆధ్వర్యంలో భారత మాజీ ఉపప్రధానమంత్రి మరియు సామాజికవేత్త డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్117వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.డాక్టర్ బాబు జగజీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి, ఘన నివాళులు అర్పించి స్వీట్స్ పంచారు. ఈ సందర్భంగా ఇజ్రాయిల్ మాట్లాడుతూ బడుగు బలహీనవర్గాల ఉన్నతి కోసం అహర్నిశలు పోరాడి తన జీవితంలో 50 సంవత్సరాల పాటు భారత పార్లమెంట్లో సభ్యునిగా ఉంటూ ఎన్నో మంత్రి పదవులు నిర్వహించి జాతి ఉన్నతికి కృషిచేసిన బాబు జగ్జీవన్ రామ్‌కు భారత్ ప్రభుత్వం "భారతరత్న" ఇచ్చి గౌరవించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో బొమ్మి ఆనందరావు, బొమ్మి చంటి, బొమ్మి ప్రసాద్, బొమ్మి చినభూషణం, మంద నాగరాజు, బొమ్మి మహేష్,బొమ్మి బాబులు,బొమ్మి రాజేష్, బొమ్మి నాగేంద్రబాబు, బొమ్మి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## ఊబలంక గ్రామంలో బాబు జగ్జీవన్ రామ్, అంబేద్కర్ విగ్రహాల ఆవిష్కరణ



రావులపాలెం,మేజర్‌న్యూస్ : రావులపాలెం మండలం ఊబలంక గ్రామంలో ఏర్పాటుచేసిన భారత మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ మరియు భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహాలను మాజీ శాసనసభ్యులు చిర్ల జగ్గిరెడ్డి ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అందరికీ 117వ బాబు జగ్జీవన్ రామ్ జయంతి శుభాకాంక్షలు తెలియజేస్తూ సమాజానికి రెండు కళ్ళుగా బాబు జగ్జీవన్ రామ్ మరియు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఉన్నారన్నారు. అంటరానితనం తరిమి కొట్టడంలో నడుం బిగించి జగ్జీవన్ రామ్, అంబేద్కర్ ముఖ్యపాత్ర పోషించారన్నారు.ఈ కార్యక్రమంలో ముఖ్య నాయకులు, కార్యకర్తలు, యువ నాయకులు, చిర్ల అభిమానులు పాల్గొన్నారు.

# శ్రీ రామ నవమి ఉత్సవాలు నిర్వహణకు ఏర్పాట్లు



రంపచోడవరం, మేజర్‌న్యూస్ : శ్రీ రామ నవమి సందర్భంగా అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం ఆర్టీసీ కాంప్లెక్స్ రోడ్డులో శ్రీ విరాట్ విజయ ఆంజనేయస్వామి సహిత శ్రీ కోదండ సీతారామ లక్ష్మణ హనుమ సమేత కోదండ రామాలయం వద్ద నవమి ఉత్సవాలు ఘనంగా నిర్వహించడానికి ఏర్పాట్లు పూర్తి చేశారు. శ్రీ కోదండ రామాలయం ఆవరణలో శ్రీ కోదండ రామస్వామివారి కళ్యాణ మహోత్సవములు నిర్వహించడానికి పందిరి రాట వేసి, పనులు ఆలయ అర్చకులు శ్రీ యజ్ఞ సూర్య సాయికిరణ్ అర్చకత్వంలో ఆలయ కమిటీ సభ్యులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ శాసనసభ్యులు శీతంశెట్టి వెంకటేశ్వరరావు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు. ఈసందర్భంగా కమిటీ ప్రతినిధులు మాట్లాడుతూ శ్రీరామనవమి సందర్భంగా ఆదివారం ఉదయం గం.11.45 ని.లకు శ్రీ సీతారామ కళ్యాణ మహోత్సవం జరుగుతుందన్నారు. అలాగే ఈనెల 7వ తేదీ సోమవారం ఉదయం గం.9.00ని.లకు శ్రీ రామ పట్టాభిషేకం జరుగుతుందన్నారు. ఈనెల 16వ తేదీన భక్తులకు అన్నసమారాధన మధ్యహ్నం 12:00 గంటలకు నిర్వహిస్తామన్నారు. ఆయా కార్యక్రమాల్లో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని వీక్షించి స్వామిని దర్శించి తీర్థ ప్రసాదములు స్వీకరించాలని శ్రీ కోదండ రామాలయం ఆలయ కమిటీ ప్రతినిధులు, రంపచోడవరం ధర్మ ప్రచార భక్త మండలి సమన్వయ కర్త నల్లమిల్లి వెంకట రామారెడ్డి విజ్ఞప్తి చేశారు. రంపచోడవరంతో పాటు ఏజెన్సీ ప్రాంతంలోని అన్ని గిరిజన గ్రామాల్లో శ్రీ రామ నవమి ఉత్సవాలు ఘనంగా నిర్వహించడానికి కమిటీ సభ్యులు ఏర్పాట్లు చేశారు.

## ఈనెల 07న కాకినాడలో ప్రజా ఫిర్యాదుల పరిష్కార (పీజీఆర్ఎస్) కార్యక్రమం

### – జిల్లా కలెక్టర్ షణ్మోహన్

**కాకినాడ,మేజర్‌న్యూస్ :** ప్రజా సమస్యల పరిష్కారం నిమిత్తం ఏర్పాటు చేయబడిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ (పీజీఆర్ ఎస్) కార్యక్రమం జిల్లా స్థాయిలో ఈ నెల 07న కాకినాడ కలెక్టరేట్ గ్రీవెన్స్ హాలులో ఉదయం 10:00 గంటల నుంచి 01:00 గంట వరకు నిర్వహించడం జరుగుతుందని కాకినాడ జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి జిల్లా అధికారులు అందరూ విధిగా హాజరు కావాలని ఆయన ఆదేశించారు. మం దల స్థాయిలో జరిగే ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ(పీజీఆర్ఎస్) కార్యక్రమానికి మండలస్థాయి అధికారులు అందరూ విధిగా ఉదయం 9:30 గంటలకు హాజరుకావాలని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ ఆదేశించారు. అర్జీదారులు ఈ విషయాన్ని గమనించాలని ఆయన కోరారు.

# రైతన్న పండించిన ప్రతి గింజను... కొనుగోలు చేస్తాం







**– రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్**

**ఉమ్మడి గోదావరి జిల్లాల సూర్య బ్యూరో :** రైతులు పండించిన ప్రతీ గింజను కొనాలని కూటమి ప్రభుత్వం ఆలోచన చేస్తోందని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ అన్నారు.శనివారం సాయంత్రం నిడదవోలు నియోజకవర్గం ఉండ్రాజవరం మండలం మోర్తా గ్రామంలో జాయింట్ కలెక్టర్ ఎస్. చిన్నరాముడుతో కలిసి మంత్రి కందుల దుర్గేష్ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా రైతు గొప్పదనాన్ని, రైతన్నల సంక్షేమం కోసం కూటమి ప్రభుత్వం చేస్తున్న మేలును మంత్రి కందుల దుర్గేష్ స్పష్టంగా వివరించారు. రైతు సేవా కేంద్రం వద్ద డాక్టర్ బాబూ జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి మంత్రి కందుల దుర్గేష్ నివాళులర్పించారు. అనంతరం ధాన్యం బస్తాల ట్రాక్టర్ ను నడిపి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ రైతులకు తాము పండించిన ధాన్యానికి కనీస మద్దతు ధర కంటే అధిక ధర లభిస్తే నచ్చిన చోట అమ్ముకోవచ్చని తెలిపారు. తూర్పుగోదావరి జిల్లాలో ప్రస్తుత రబీ సీజన్‌లో ధాన్యం సేకరణ లక్ష్యాన్ని 2 లక్షల మెట్రిక్ టన్నుల నుంచి 2.50 లక్షల మెట్రిక్ టన్నులకు పెంచడం జరిగిందన్నారు. ఇప్పటికే ఈ విషయమై పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ అంగీకారం తెలిపారని వివరించారు.ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభోత్సవంతో రైతులంతా సంతోషంగా ఉన్నట్లు గమనించానన్నారు.గతంలో రైతన్న ఆరుగాలం శ్రమించి పండించి పంటకు నెలలు గడిచినా రైతుల ఖాతాల్లో నగదు పడని సందర్భం చూశామన్నారు.ఈ క్రమంలో ధాన్యం కొనుగోళ్ల విషయంలో గత ప్రభుత్వం పెట్టిన ఇబ్బందులను అధిగమించి కూటమి ప్రభుత్వం కేవలం 48 గంటల్లోనే రైతుల ఖాతాల్లో నగదు జమ చేస్తుందన్నారు.గతంలో రైతు భరోసా అని పేరు పెట్టి అన్నదాతలను మోసం చేశారని మంత్రి గుర్తుచేశారు. కూటమి ప్రభుత్వం రైతు సంక్షేమ ప్రభుత్వమని ఈ సందర్భంగా మంత్రి దుర్గేష్ పేర్కొన్నారు.ధాన్యం తేమశాతం విషయంలో రైతులను ఇబ్బందులకు గురిచేయవద్దని, అటు ఇటుగా ఎలా ఉన్నా సేకరించాలని అధికారులకు సూచించినట్లు తెలిపామన్నారు. ధాన్యం అమ్ముకునేందుకు వచ్చే రైతును నిరీక్షణ చేయవద్దని ఆదేశించామన్నారు. కొనుగోలు కేంద్రానికి వచ్చిన రైతు వెంటనే అమ్ముకునే సౌకర్యాన్ని కల్పించామన్నారు. మిల్లర్లకు గోనె సంచుల కొనుగోలుకు ప్రభుత్వం రూ.3.75 ఇస్తోందన్నారు. ఈ నేపథ్యంలో నాణ్యత లేని సంచులను ఇవ్వొద్దని హెచ్చరించామన్నారు. ఉమ్మడి తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాలు ఆంధ్రప్రదేశ్ కు అన్నపూర్ణలాంటివని గుర్తుచేశారు. రైతు ధాన్యం పండిస్తేనే రాష్ట్రం సుభిక్షంగా ఉంటుందన్నారు. అన్నం పెట్టి ఆదుకునే రైతులను ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వం, నాయకులు, అధికారులపై ఉందని తెలిపారు.రైతు ధాన్యం కొనుగోలు కేంద్రాలను అన్నదాతలు సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ క్రమంలో మిల్లర్లకు సహాయపడాలన్నారు. రైతులకు ఉపయోగపడేందుకే విధానాలు రూపకల్పన చేశామన్నారు. ఎవరికీ ఇబ్బంది కలగకుండా త్వరితగతిన నాణ్యమైన గోనెసంచులు పంపిణీ చేసే బాధ్యత అధికారులదే అని మంత్రి తెలిపారు.క్రితం ప్రకృతి వైపరీత్యాల వల్ల తేమశాతం పెరిగిందన్నారు. కానీ ప్రస్తుతం ఆ బాధ లేదన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఆర్థిక పరిస్థితులు వెంటాడుతున్నప్పటికీ కూడా రైతుల పక్షపాతి ప్రభుత్వం కనుక గత ప్రభుత్వం బకాయి పెట్టిన రూ.1600 కోట్లకు పైగా ధాన్యం బకాయిలు చెల్లించిన విషయాన్ని మంత్రి దుర్గేష్ గుర్తుచేశారు. గత ప్రభుత్వం ఖజానా ఖాళీ చేసి వెళ్లిపోయినప్పటికీ రైతులకు ఇచ్చిన మాటను నెరవేర్చిన ప్రభుత్వం తమది అన్నారు.ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ లాంటి ప్రపంచంలో వచ్చిన అధునాతన సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకునే ఏకైక ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అని ఈ సందర్భంగా మంత్రి దుర్గేష్ అన్నారు. కొత్త సాంకేతిక పరిజ్ఞానాన్ని పాలనలో వినియోగించి సామాన్య ప్రజలకు ఎలా మేలు చేయాలని ఆలోచించే నాయకుడు చంద్రబాబు అని మంత్రి తెలిపారు. ఈ క్రమంలో వాట్సాప్ గవర్నెన్స్ ను వినియోగంలోకి తీసుకొచ్చారన్నారు. అందులో భాటగంగా రాష్ట్రంలో ఆన్లైన్‌లో ధాన్యం కొనుగోలు కోసం స్లాట్ బుకింగ్ విధానం ప్రవేశపెట్టారని వివరించారు. అందులో భాగంగా రైతులు ఇంట్లోనే కూర్చొని తమ వాట్సాప్ నుండి 7337359375 నంబర్ కు హాయ్ అని మెసేజ్ చేస్తే తమకు కావాల్సిన సమాచారం, సమస్యకు పరిష్కారం లభిస్తుందన్నారు. రాష్ట్రంలో సాంకేతికపరమైన విప్లవం వచ్చిందని, నూతన ఒరవడికి శ్రీకారం చుట్టామని ఈ సందర్భంగా మంత్రి దుర్గేష్ అన్నారు.ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ ఎస్ చిన్న రాముడు మాట్లాడుతూ, ప్రస్తుత రబీ సీజన్లో ధాన్యం దిగుబడి ఆశాజనకంగా ఉందన్నారు. ఖరీఫ్ సీజన్‌లో ధాన్యం సేకరణ విషయంలో జిల్లా యంత్రాంగానికి సహకారం అందించిన రైతులకి, మిల్లర్లు కు ధన్యవాదాలు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలను అనుసరించి రైతులకు ఎటువంటి సమస్య లేకుండా అన్ని ప్రభుత్వ శాఖలు సమన్వయంతో పనిచెయ్యడం జరుగుతోందని పేర్కొన్నారు. రైతుల నుంచి ధాన్యం సేకరణ కోసం మిల్లర్లు సరఫరా చేసే గన్ని బ్యాగులు నాణ్యత ప్రమాణాలు పాటించాలనే ఉద్దేశ్యం తో గన్ని బ్యాగులపై ఆయా మిల్లర్ల క్యూ ఆర్ కోడ్ తప్పనిసరిగా ఉండాలని పేర్కొన్నారు. ఆమేరకు మిల్లర్లు సరఫరా చేసే గన్ని బ్యాగులపై క్యూ ఆర్ కోడ్ తప్పనిసరిగా ఉండేలా చర్యలు తీసుకోవాలని కోరారు.ఆర్డీవో రాణి సుస్మిత మాట్లాడుతూ, ఆహార భద్రత కోసం ధాన్యం సేకరణ చేయాలని 5 దశాబ్దాల క్రితం ప్రతిపాదించిన బాపూజీ అని పిలుచుకునే బాబు జగజ్జీవన్ రామ్ జన్మ దినం రోజున ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభించు కోవడం జరుగుతోందని తెలిపారు. రెండు వేర్వేరు పదవీకాలాల్లో కేంద్ర వ్యవసాయ మంత్రిగా, ఆయన హరిత విప్లవం మరియు భారత వ్యవసాయం ఆధునీకరణకు గణనీయంగా దోహదపడ్డారన్నారు. ముఖ్యంగా 1974 కరువు సమయంలో తీవ్రమైన ఆహార సంక్షోభాన్ని పరిష్కరించే బాధ్యతను ఆయనకు అప్పగించడం జరిగిందన్నారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ చిన్న రాముడు, ఆర్డీవో రాణి సుస్మిత, ఇన్చార్జి డీ ఎస్ వో ఎస్ భాస్కర్ రెడ్డి, స్థానిక ప్రజాప్రతినిధులు, పౌర సరఫరాల, వ్యవసాయశాఖ అధికారులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుండి జగన్మోహిని కేశవస్వామి కళ్యాణ మహోత్సవాలు





**ఆత్రేయపురం, మేజర్ న్యూస్ :** ప్రసిద్ధ పుణ్యక్షేత్రం ర్యాలి జగన్మోహినీ కేశవస్వామి కల్యాణోత్సవాలు 6 నుంచి 13 వరకు జరగనున్నాయి. స్వామివారు ముందు పురుష వెనుక స్త్రీ రూపంలో దర్శనమిస్తారు. మూలమూర్తి విగ్రహం నల్లటి సాలగ్రామ శిల స్వయంభువని, 11వ శతాబ్దం నాటిదని పురాణాలు చెబుతున్నాయి. స్వామివారి పాదాల నుంచి ఉద్భవించే జలం సంభ్రమాశ్చర్యాలకు గురిచేస్తుంది. ఉదయం మేలుకొలుపు. స్వామివారిని పెండ్లి కుమారుడిని చేయడం అభిషేకం, గరుడ వాహనంపై గ్రామోత్సవం, సాయంత్రం అంకురార్పణ, ధ్వజారోహణం, రాత్రి 8:45 గంటలకు కల్యాణం, 6 నుంచి 13 వరకు నిత్యాపాసన, బలిహరణం, నీరాజనమంత్ర పుష్పం, 10న సదస్యం, 12న చక్రస్నానం. 13న శ్రీ పుష్పోత్సవం కార్యక్రమాలు జరుగుతాయని, కళ్యాణానికి వేలాదిమంది భక్తులు వచ్చే అవకాశం ఉన్నందున వారికి తగ్గ ఏర్పాట్లు చేసినట్లు దేవస్థానం కార్యనిర్వహణాధికారి భాగవతుల వెంకటరమణమూర్తి తెలిపారు.

## గోవింద నామస్మరణతో ప్రతిధ్వనించిన వెంకన్న ఆలయం





**ఆత్రేయపురం, మేజర్ న్యూస్ :** కోనసీమ తిరుమలగా విరాజిల్లుతున్న వాడపల్లి వెంకటేశ్వర స్వామివారి ఆలయం శనివారం భక్తుల గోవింద నామ స్మరణతో ప్రతిధ్వనించింది. ఏడు శనివారాల వెంకన్న దర్శనం ఏడేడు జన్మల పుణ్యఫలం అనే నానుడితో రాష్ట్రాల నుండి వేలాదిమంది భక్తులు తరలివచ్చి ఏడు ప్రదక్షిణలు చేసిస్వామివారిని దర్శించి మొక్కుబడులు తీర్చుకున్నారు. స్వామివారికి సుప్రభాతసేవ, నీరాజనం మంత్ర పుష్పం, పుణ్యా వచనం, కళ్యాణం వంటి కార్యక్రమాలను అర్చక బృందం వైభవంగా నిర్వహించారు. సుదూర ప్రాంతాల నుండి వచ్చే భక్తులకు ఆర్టీసీ ప్రత్యేక బస్సులు నడిపింది. వచ్చిన భక్తులకు ప్రసాద వితరణ అనంతరం అన్నదానం నిర్వహించారు. శనివారం స్వామివారి ఆదాయం రూ.45 లక్షలు సమకూరింది. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు తరతకుండా డిప్యూటీ కమిషనర్ నల్లం సూర్యచక్రధర్ రావు, సీఐ విద్యాసాగర్, ఎస్సై ఎస్.రాము, సూపర్నెంట్ రాంబాబు ఏర్పాట్లను పర్యవేక్షించారు.

## వసతిగృహ విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక సదుపాయాలు

**– జగజ్జీవన్‌రామ్ జయంతి కార్యక్రమంలో పాల్గొన్న కలెక్టర్, ఎమ్మెల్యే రాజప్ప, కౌడా ఛైర్మన్**



**పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్ :** పెద్దాపురం పట్టణంలోని స్థానిక వరహాలయ్యపేటలో గల సాంఘీక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న బాలికల ఆనంద నిలయాన్ని శనివారం జిల్లా కలెక్టర్ షాన్మోహన్, పెద్దాపురం ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప, కౌడా ఛైర్మన్ తుమ్మల రామస్వామితో కలసి సందర్శించారు. డా.బాబు జగజ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా డా.బాబు జగజ్జీవన్ రామ్ చిత్రపటానికి జిల్లా కలెక్టర్ షాన్మోహన్, పెద్దాపురం ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప, కౌడా ఛైర్మన్ తుమ్మల రామస్వామిలు పూలదండలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా విద్యార్థినిలతో మాట్లాడి, వసతి గృహంలో అందుతున్న సౌకర్యాలు, భోజనం మెనూ వివరాలు, భోజనం నాణ్యతలపై అడిగి తెలుసుకున్నారు. రాష్ట్ర ప్రభుత్వం వసతి గృహ విద్యార్థులకు కల్పిస్తున్న సదుపాయాలను సద్వినియోగం చేసుకుంటూ బాగా చదువుకోవాలని ఆయన తెలిపారు. విద్యార్థినిలకు అవసరమైన ఇన్వెర్టర్, ఆర్వో ప్లాంట్, సిసి కెమెరాలను త్వరితగతిన ఏర్పాటు చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ షాన్మోహన్ తెలిపారు. అనంతరం జిల్లాకలెక్టర్ వసతి గృహ ఆవరణలోని డా.బి.ఆర్.అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో పెద్దాపురం ఆర్డీఓ కె.శ్రీరమణి, సాంఘీక సంక్షేమ శాఖ ఇన్‌చార్జి జె.డి. ఎస్.శ్రీనివాసరావు, వసతి గృహ అధికారులు, ఇతర సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ఆక్రమణలకు గురవుతున్న హైస్కూల్ క్రీడామైదానం

- అనుమతులు లేకుండా క్రికెట్ కోర్టు నిర్మాణం
- పట్టించుకోని అధికారులు..



**కొత్తపేట, మేజర్‌న్యూస్ :** ప్రభుత్వ బాయ్స్ హైస్కూల్‌కు చెందిన క్రీడా మైదానం ఆక్రమణకు గురికాకుండా చూడాలని కొత్తపేట గ్రామస్థులు ,క్రీడాకారులు పలువురు కోరుతున్నారు.కౌశిక రోడ్డులో ఉన్న ప్రభుత్వ క్రీడా మైదానంలో కొంతమంది వ్యక్తులు ఏటువంటి అనుమతులు లేకుండా ఆక్రమణలు జరిపి క్రికెట్ శిక్షణ పేరుతో క్రికెట్ కోర్టును ఏర్పాటు చేస్తున్నారు.ఇక్కడ ఎవరి అనుమతితో ఈ కోర్టును ఏర్పాటు చేస్తున్నారో ప్రశ్నార్ధకంగా మారింది.దీనిపై హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు రామకృష్ణను వివరణ కోరగా పాఠశాల అభివృద్ధి కమిటీ చైర్మన్ వారి అనుమతి పత్రాన్ని కొందరు వ్యక్తులు తన దగ్గరకి తీసుకురాగా దానికి నిరాకరించినట్లు తెలిపారు.పదో తరగతి పరీక్షల నేపథ్యంలో విధులు నిమిత్తంవేరే పరీక్షా కేంద్రానికి నిర్వహకుడిగా వెళ్లానని తెలిపారు.ఈలోపు నిర్మాణం చేపట్టినట్లునాకు తెలియదంటూ సమాధాన మిచ్చారు.ఆనిర్మాణానికి ఎటువంటిఅనుమతులు లేవన్నారు .వెంటనే సదరు వ్యక్తులకు ప్రధానోపాధ్యాయులు చరవాణి లో ఈ నిర్మాణం వెంటనే నిలుపుదల చేయాలంటూ ఆదేశించారు.ఈ క్రీడా మైదానం ఆక్రమణలకు గురికాకుండా రక్షణకల్పించిఅభివృద్ధి చేయాలని పలువురు కోరుతున్నారు.

## ఈనెల 19న రన్ ఫర్ జీసస్లో క్రైస్తవులందరూ పాల్గొనాలి



**ఏలేశ్వరం,మేజర్‌న్యూస్ :** యునైటెడ్ పాస్టర్స్ ఫెలోషిప్ కమిటీ సభ్యులు శనివారం స్థానిక పెద్దవీధి ఇమ్మానుయేల్ చర్చిలో అత్యవసర సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు మాట్లాడుతూ మండలంలోని దైవజనులందరూ ఐక్యంగా ఉండాలని, దేవుని ప్రేమను ప్రకటించడంలో నిమగ్నం అవ్వాలన్నారు. అలాగే ఈనెల 19వ తేదీ శనివారం ఉదయం7 గంటల నుండి 10 గంటల వరకు క్రైస్తవులను బలపరచుటకు క్రీస్తు ప్రేమను ప్రకటించుటకురన్ ఫర్ జీసస్ అనే ర్యాలీ కార్యక్రమం జరుగుతుందని వారు తెలిపారు. అనంతరం అదే రోజు 19తేదీ శనివారం సాయంత్రం 6 గంటలకు కాంతాట అనే క్రైస్తవ నాటిక ప్రదర్శించబడుతుందని, ఇది ప్రపంచంలోనే అద్భుతమైన క్రైస్తవ నాటిక అని, దీనిలో క్రీస్తు మరణము, పునరుద్ధరణ, తిరిగి లేచుట ప్రదర్శన చూపిస్తూ క్రైస్తవ లోకానికి క్రీస్తు ప్రేమను మరొకసారి ప్రజలందరికీ తెలియపరిచేలా ఉంటుందని తెలిపారు. ఈ కంతాట క్రైస్తవ నాటికను గ్లోబల్ క్రిస్టియన్ ఎంపోర్మెంట్ డైరెక్టర్ జాయ్ బృందం వారు ఏలేశ్వరం మండలం యునైటెడ్ పాస్టర్ ఫెలోషిప్ వారి సహకారంతో దైవజనులు, క్రైస్తవ నాయకులు, సహకారంతో ఈ కార్యక్రమం వేయడం జరుగుతుందన్నారు.మండలంలోని క్రైస్తవ సమాజము, క్రైస్తవ మహాజనులు,క్రైస్తవేతరులు అందరూ పాల్గొనాలని తెలిపారు.

ఈ సమావేశంలో యునైటెడ్ పాస్టర్స్ ఫెలోషిప్ అధ్యక్షులు ఎం.సత్యానందం, జనరల్ సెక్రెటరీ కె.ఆమోస్,ఉపాధ్యక్షులు పి.మాద్యూస్,జిల్లా నాయకులు పి.వి ఇమ్మానియేల్ రాజ్,వి.జె.ఆండ్రూస్, ట్రెజరర్ జాయ్ ఎలీషా,మెంబర్ అబ్రహం కళ్యాణ్,కె. సుజ్ఞాన రావ్,వై. దైవామణి పాల్గొన్నారు.

## బాబు జగ్జీవన్ రామ్ సేవలు మరువలేనివి



**ఏలేశ్వరం, మేజర్‌న్యూస్ :** బాబు జగ్జీవన్ రావ్ సేవలు మరుగు లేనివనిఎంపీపీ గొల్లపల్లి బుజ్జి అన్నారు.ఆయన జయంతి సందర్భంగా శనివారం ఏలేశ్వరం మండలం జె.అన్నవరం గ్రామంలో బాబూ జగజీవన రామ్ విగ్రహం ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమానికి ఎంపీపి గొల్లపల్లి నరసింహం మూర్తి మాట్లాడుతూ ఉప ప్రధాని స్వర్గీయ బాబు జగ్జీవన్ రామ్‌సేవలను భావితరాలకు అందించాలని లక్ష్యంతో ఆయన విగ్రహాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు ఈ కార్యక్రమంలో దేశం నాయకులు బోదిరెడ్డి గోపీ జ్యోతుల పెదబాబు, మందపాటి అలర్రాజు, బస్వాప్రసాద్,మూది నారాయణ స్వామి హారు సర్పంచ్ బాజీంక కల్యాణీ కన్నారావ్, ఎంపీటీసీ కాలరి గిరీషా ఉప సర్పంచ్ కాలరి శ్రీను గ్రామపెద్దలు. కూటమి నాయకులు పాల్గొన్నారు. అలాగే ఏలేశ్వరం నగర పంచాయతీ పరిధిలోని పాత బస్టాండ్ వద్ద కాకాడ నాగేశ్వరరావు ఆధ్వర్యంలో దళిత నాయకులు బాబు జగ్జీవన్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

# నటుడు నానిను బ్రాండ్ అంబాసిడర్‌గా ఎంపిక చేసిన ఐటీసీ ఆశీర్వాద్ మసాలాలు




**రాజమహేంద్రవరం,మేజర్‌న్యూస్ :** ప్రముఖ సంస్థగా గుర్తింపు పొందిన ఐటిసి లిమిటెడ్ యొక్క ఆశీర్వాద్ మసాలాలు ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలకు సంబంధించి తమ బ్రాండ్ అంబాసిడర్‌గా టాలీవుడ్ నేచురల్ స్టార్ నానిని ఎంచుకున్నట్లు వెల్లడించింది.ఈ మేరకు ఈ బ్రాండ్ తన ప్రాంతీయ ప్రచారంలో భాగంగా "దమ్మమీదే, స్టార్ మీరే" అంటూ కొత్త టెలివిజన్ వాణిజ్య ప్రకటన (టీవీసీ)ను ప్రారంభించింది.ఈ సందర్భంగా ఐటిసి లిమిటెడ్ స్పైసెస్ బిజినెస్ హెడ్ పియూష్ మిశ్రా మాట్లాడుతూ జీవితాతీత ఆకర్షణకు చిరునామాగా నిలిచే నాని, ఆశీర్వాద్ మసాలాల యొక్క ప్రధాన విలువలైన ఆకర్షణీయమైన, శక్తివంతమైన , అద్భుతమైన రుచి , పూర్తి స్థాయి దమ్మును సంపూర్ణంగా ప్రతిబింబిస్తారన్నారు. తన నటనతో ప్రేక్షకులను నాని ఆకర్షించినట్లే, ఆశీర్వాద్ మసాలాలు ప్రతి వంటకాన్ని శక్తివంతమైన రంగుసాటిలేని రుచితో ఉన్నతీకరిస్తాయన్నారు. ఈ భాగస్వామ్యంతో , బ్రాండ్ ఈ ప్రాంతంలోని వినియోగదారులతో తమ అనుబంధాన్నిమరింతగా పెంచుకోవడం లక్ష్యంగా పెట్టుకుంద న్నారు. అదే సమయంలో మసాలాల విభాగంలో తన స్థానాన్ని మరింత బలోపేతం చేసుకోనున్నట్లు వెల్లడించారు. తరతరాలుగా తెలుగు వంటకాలు ఆకర్షణీయమైన రుచులు, సుగంధ ద్రవ్యాలు సిగ్నేచర్ 'తెలుగు కారం' తో వృద్ధి చెందాయని, తమ విస్తృత శ్రేణి అధిక-నాణ్యత, ప్రామాణికమైన మసాలాల ద్వారా ఈ పాకశాస్త్ర వారసత్వాన్ని ఆశీర్వాద్ మసాలా గౌరవిస్తుందన్నారు.

## అక్రమంగా మద్యం బాటిల్స్ విక్రయిస్తున్న వ్యక్తి అరెస్ట్

- 18 మద్యంబాటిల్స్ స్వాధీనం
- ఎస్సై నరసింహమూర్తి



**రాజవొమ్మంగి,మేజర్‌న్యూస్ :** మండలంలోని లబ్బర్తి గ్రామంలో అక్రమంగా మద్యం బాటిల్స్ విక్రయిస్తున్న వ్యక్తిని అరెస్ట్ చేసినట్లు స్థానిక ఎస్సై నరసింహుమూర్తి తెలిపారు. గురువారం రాత్రి వారికి వచ్చిన సమాచారం మేరకు ఒకషాపులో దాడులు నిర్వహించగా కింగ్ ఫిషర్ 6, క్లాసిక్ బ్లూ2,ఐకానిక్ 3,స్టాగ్ 3,షాట్ బాటిల్స్ 4 స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై తెలపారు.ఈ మేరకు నిందుతుడిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై నరసింహామూర్తి తెలిపారు.

## కులరహిత సమాజం కోసం పాటుపడిన మహనీయుడు బాబు జగ్జీవన్ రామ్

- ఎంఆర్పిఎస్ జిల్లా అధ్యక్షుడు మోర్త బుజ్జిబాబు



**రాజవొమ్మంగి,మేజర్‌న్యూస్ :**కుల రహిత సమాజం, దేశ స్వాతంత్రం, సామాజిక సమానత్వం కోసం పోరాడిన బడుగు బలహేన వర్గాల నేత మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్‌రామ్ అని ఎంఆర్పిఎస్ జిల్లా అధ్యక్షులు మోర్తబుజ్జిబాబుఅన్నారు.మండల కేంద్రమైనరాజవొమ్మంగి లో ఎంఆర్పిఎస్ నాయకులు బుజ్జి బాబుఆధ్వర్యంలో డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 117వ జయంతి వేడుకలు ఎస్సీ కమ్యూనిటీ భవనం నందు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి రాజవొమ్మంగి మండలం నలుమూలల నుండిపెద్దసంఖ్యలో మహిళలు, ఎమ్మార్పీఎస్ యువత,మాదిగ కుల పెద్దలు హాజరై కార్యక్రమం దిగ్విజయంగా నిర్వహించారు.ఈ సందర్భంగాజిల్లా అధ్యక్షుడు మోర్త బుజ్జిబాబు మాదిగ డాక్టర్ బాబు జగజ్జీవన్ రామ్ గొప్పతనాన్ని ఆయన చేసిన సేవలను బడుగు బలహీన వర్గాలకు ఆయన చూపిన మార్గాన్ని కుల వివక్షత పై ఆయన చేసిన పోరాటాన్ని స్మరించుకొని జగజ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా కేక్ కట్ చేసి పేదలకు పంచి పెట్టారు.ఈ కార్యక్రమంలోస్థానిక ఎమ్మార్పీఎస్ మండల కన్వీనర్ పెద్దాడ నూకరాజు ,ఎంఆర్పిఎస్ పెద్దలు అయినవిల్లి తాతారావు ,బోడపాటి కామరాజు ,మహిళా సంఘం సభ్యులు కాకాడ రాజేశ్వరి ,మోర్త అరుణ ,అయినవిల్లి ఏసురత్నం,గోరంట్లవిజయ పాల్గొన్నారు.

## జిల్లా ఆర్యవైశ్య మహా కమిటిలో - పెద్దాపురం ఆర్యవైశ్యులు



**పెద్దాపురం రూరల్, మేజర్‌న్యూస్ :** కాకినాడ వెంకి రెసిడెన్సీలో కాకినాడ జిల్లా నూతన ఆర్యవైశ్య కార్యవర్గంను ఎన్నుకోవడం జరిగింది. ఈ నూతన కమిటిలో పెద్దాపురం పట్టణానికి చెందిన ప్రముఖ ఆర్యవైశ్యులు జిల్లా ఆర్యవైశ్య మహాసభ ఉపాధ్యక్షులుగా మట్టే శ్రీనివాసరావు, జిల్లా జోన్ ఛైర్మన్‌గా పాలకుర్తి రాజేష్, జిల్లా వాసవీ సేవాదల్ ఛైర్మన్‌గా గ్రంది . రాజేష్, జిల్లా జాయింట్ ట్రెజరర్‌గా కూరందాస్ కిశోర్, జిల్లా వాణిజ్య విభాగం వైస్ ఛైర్మన్‌గా కాళ్ళ వెంకటేశ్వర్లు లు ఎన్నికవడం పట్ల పెద్దాపురం పట్టణంలోని పలువురు ఆర్యవైశ్యులు వారిని ప్రత్యేకంగా అభినందించారు. ఈ సమావేశానికి విశిష్ఠ అతిధులుగా శ్రీ లలితా ఎంటర్‌ప్రైజెస్ మేనేజింగ్ డైరెక్టర్ మట్టే శ్రీనివాస్ పాల్గొనడం జరిగింది.